బేర: (విసుగ్గా) వుప్పుగాదయ్యా బాబు కందిపప్పు వుందా.

చెట్టి: తక్కువకురాదు. కావలిస్తే తీసుకో, లేక పో వెళ్ళిపో.

బేర: వీడి చెముడు తగలెయ్య. వీడు ఇట్లేమి వ్యాపారము చేస్తాడు (పోతాడు)

(గొల్లవాడు, శాస్త్రిలు, కుంటి గొర్రెతో ప్రవేశిస్తారు)

గొల్ల: దండాలు చెట్టిగోరూ! ఈనాయం ఏమిటన్నా చెప్పండి. నేను మంచినీళ్ళు తాగటానికి పోతూ నా గొర్లను చూస్తుంటే కుంటిగొర్రె నిత్తానన్నాను. ఈయన అన్నేయం జూడండి మంచిగొర్రె కావాలంటాడు.

శాస్త్రి: షావుకారుగారూ! సాయం సంధ్య వార్చుటకై ఊరివెలుపల పచ్చిక బయలునకు బోయి, మనుచరిత్ర పఠనం బొనర్చుచుంటిని. అచ్చో నీతడు తన గొర్రియ కాలు నేను విరుగగొట్టినట్లు అపరాధము ఆరోపించుచున్నాడు. మీరే నా న్యాయము చెప్పండి.

చెట్టి: ఏం గావాల? తొందరగా చెప్పండి. అవతల చానా పనుంది. మా భార్య దూరంగా బోయింది తలకి పొయ్యాలి. వణ్ణం వండాలి. చెప్పండి ఏం గావాలి. బెల్లం ధర సవాశేరు మూడణాలు. చింతపండు పావలా. ఉప్పు రూపాయకు పదిశేరు. కందిపప్పు రూపాయకు రెండుశేర్లు. అన్ని మంచి సరుకు లే రాత్రే తెప్పించింది.

గొల్ల: నేనిత్తానంది కుంటి గొర్రెనే కాని మంచి గొర్రెనుకాదు బాబూ.

చెట్టి: అట్టే తక్కువ ధరకు రాదండి మాకు గిట్టుబాటు గాదు.

శాస్త్రి: మేము వైదిక బ్రాహ్మణులం గదా జీవహింస చేయమని మీకు తెలియదా. నేను ఆ గొఱ్ఱె కాలు విరగగొట్టలేదండీ!

చెట్టి: మీరు గీసు తేరగాళ్ళలా ఉండి. ఎక్కుడీ తక్కువకురాదు కావలస్తే తీసుకపొండి. లేకపోతే వెళ్ళిపోండి.

భార్య: (లోపల నుండి బిగ్గరగా) రాండీ. నీళ్ళు చల్లగా పోతున్నయ్యి.

చెట్టి; వస్తూన్నా (అని లోపలికి పోతాడు)

గొల్ల: పద ఇంకోరన్నా పెద్దమనిషి దగ్గరకు పోదాం.

శాస్త్రి: పద (ఇద్దరు వెళ్ళిపోవుదు)

(తెర పడును)

## మూడవ రంగం

(గ్రామమునసబు ఇల్లు. మునసబు అటు, ఇటు తిరుగుతుంటాడు కోపంతో) రహిం సాహెబు (వచ్చి) సలాం దేకో మహారాజ్.

మున: ఏమోయ్ రహిం. నిన్నెన్నిసార్లు పిలవాల ఆపన్ను చెల్లించి పోలేదే? అంత అహంకారమా నీకు. నాల్గుసార్లు ఎట్లోడ్ని పంపితే ఇప్పుడొస్తావా!

రహిం: నైజీ మహారాజ్ నాకిపెళ్ళాంకి ఈనింది మహారాజ్. హంద్కు గ్రామాలస్యం హాయింగజీ.

మున: నాపెళ్ళాన్నేలుకోమంటావా? అది చేసిన పనికి దాని నేలుకోటమా? పెద్ద పెద్ద కలెక్టర్లు, తాసీల్దార్లు చెప్పినా నే నేలుకోలేదు. నీయంటి బుక్కాపకీర్లు చెపితే నే నేలుకుంటానా? (కోపంతో) అయినా నీ వెవడవోయ్ నాకు చెప్పటానికి. నేనీ గ్రామానికి అధికార్ని తెలుసా?

రహిం: నైజీ. తుమారా పెళ్ళాం నైజీ, మేరా పెళ్ళాంజీ, ఈనింది, మొగదాన్ని పెట్టిందిజీ.

మున: బుద్ధిలెక్కువ కూతలు కూయకుండా పన్ను చెల్లించిపో.

రహిం: అచ్చా జీ.

(గొల్లవాడు, శాస్త్రిలు, ప్రవేశిస్తారు కుంటిగొఱ్ఱెతో)

గొల్ల: దండాలు మునసబుగోరూ! నే నిస్తానంది కుంటిగొఱ్ఱె నైతే ఈబేస్త్రము సూడండి మంచి గొఱ్ఱె నిస్తుంటుండాడు. నాయం సెప్పండి తమరు".

మున: గొల్లవెధవా నువ్వెవ్వడవురా నాకు చెప్పటానికి కలెక్టర్లు, తాసీల్దార్లు చెప్పినా నే నేలుకోలేదు. మునసబు పెళ్ళాన్నెనికూడా అనకోకుండా పోలేరు వెధవతో కులుకుతుందా! నేను కళ్ళార చూచిన తర్వాత దాన్నేలుకుంటానా? అందులో వెఱ్ఱిగొల్లవాడివి నీవుచెపితే నే నేలుకుంటానా? ఛీ! ఛీ! అవతలకుపో

శాస్త్రి: జీవహింస సహింపని నేను ఈగొఱ్ఱెకాలు విరగగొట్టుదునా? లేదండీ.

మున: నా! నా! నేనడేవనోడా! నువ్వెవడవు నాకు చెప్పటానికి పనికిమాలినోడవు నువ్వుజెపితే నే నేలుకుంటానా పోపోవయ్యా నోరుమూసుకుని.

గొల్ల: నే నిస్తానంది కుంటిగొఱ్ఱెనండి మునసబు గోరూ.

శాస్త్రి: నేను దానికాలు విరగగొట్ట లేదండి.

రహిం: (తనలో) హిస్కా, బహారే, హోలాహుంది. హిస్కా సనిసహతా (నైక) గొల్లసాబ్, శాస్త్రిసాబ్ ఇధరావో (గొఱ్ఱెదూరము తీసికొనిపోయి) శాస్త్రిజీ తు తుమారా నైటో. గొల్లసాబ్ ఇధరావ్ (వాళ్ళకు గులు లోయి పెద్దగా చెవిలో) గొల్లసాబ్! శాస్త్రి సాబ్‌కి మంచిగొఱ్ఱెని దేతాం హాని బోలేకమా! హమ్కాని శాస్త్రిసాబ్ కేసుపెడతాడు హాంట. నీకి హేమిసెస్తావ్.

గొల్ల: (భయంతో) వట్టిదే నవాబుగోరూ నే నిస్తానంది కుంటిగొఱ్ఱెనే బాబూ (విచారంగా) కేసు పెడితే మంచిగొఱ్ఱె నిస్మంటారేమో ఎట్లా. ఉపాయము చెప్పండి.

రహిం: (పెద్దగా చెవిలో) తుమారాపాస్ హేమన్నా పైసాహుంటె సూడు. దాన్ని, నా సరిచేస్తాన్.

గొల్ల: (బనీయన్ జేబులోనుంచి తీసి) ఇదిగో నవాబు గోరూ ఈ రెండు రూపాయలు ఉండయ్యి ఇయ్యి తీసికొని ఎట్టన్నా అది సరిసెయ్యండి (ఇస్తాడు).

రహిం: అచ్చా (పెద్దగా చెవిలో) ఆ గొఱ్ఱెకి, హిక్డ ఏసి, తుజావ్ (గొల్లవాడు) వెళ్ళిపోతాడు



Intermediate : 1956 – '58 – M. P. C. ( Section I )

రహీం, శాస్త్రిలు దగ్గరకుపోయి) శాస్త్రీజీ (పెద్దగా) గొల్లవాడు గొర్రె కాలో నీక ఇక్కొ-ట్టావుటగా వాడు దాన్కి కేసుపెడతాడు హాంటా హేమిసేస్తావ్.

శాస్త్రి: (నీరసంతో) లేదు నవాబుగారూ! దాని కాలు నే విరక్కొట్టలేదు. (విచారముతో) ఆ దుర్మార్గుడు కేసుపెట్టినయెడల న్యాయాధిపతులు నేనే ఆ గొర్రెకాలు విరక్కొట్టితినని, నిరూపింతురేమో ఎల్లో ఉపాయము జెప్పుము.

రహీం: నీకీ బొక్కెలో హేమున్నా పైసాహుంటే మాకు దాన్కి నేను పంచేస్తాన్.

శాస్త్రి: (బొక్కెలోనుంచి తీసి) ఇదిగో నవాబుగారూ మూడు రూపాయలు మాత్రమున్నది. ఇవి తీసుకొని అది ఏ విధంబుగానైనా సరిచేయుడు.

రహీం: (మూడు రూపాయలు తీసుకొని) అచ్చా (పెద్దగా చెవిలో) నీకి హింట్కా-పోయి హాయిగా నిద్ర పో. జావ్. (శాస్త్రిలు, ఇంటికిపోతాడు.)

"ఏ సబ్ బహార్" హాంటే హిల్లు చెవిటి ముత్తె కోళ్ళు హిల్కి-గుండా కుంటిగొర్రె, పాంచ్ రూపాయ్ వచ్చాయ్. కుంటిగొర్రె నాకి ఇంటి ఎల్లిపాడి తిన వచ్చు. ఈ ఐదురోపాయలు చెవిటిమునసబుకు పన్ను కట్టవచ్చు. అబ్బా చెవిటి ముత్తెకోళ్ళ పున్నెం (గొర్రెను నెడమీదవేసుకుని పోతాడు.)

(తెరపడును)

—: సమాప్తం :—

రచయిత: పారా వెంకటేశ్వర్లు,
III B. Sc.



# "వినేవి - కనేవి"

రచయిత: "కథలు రాసేపద్ధతి మీద నేనొకపుస్తకం వ్రాశానుసార్!"

విమర్శకుడు: కథలురాసే పద్ధతి తెలిస్తే కథలే వ్రాసుకోక ఆ పద్ధతిమీద పుస్తకమెందుకు.

## నటకుని ప్రశంస

"మీనటన అద్భుతంగా వుంది. మరీ మీరు నాటకంలో చచ్చిపోయి పడివున్నారే! ఆసీనులో ఎంతఅద్భుతంగా నటించిచారని! బ్రతికి ఉండగా చేసిననటన కంటే చచ్చాక చేసిన నటన నాకు నచ్చిందన్నాడు" విమర్శకుడు.

*   *   *

ఒకసారి డిటెక్టివ్ రామారావు ఫారిన్ (ఇంగ్లండు) వెళ్ళాడు. అచట ఒకహోటలులోకి వెళ్ళాడు. బట్లర్ వొకడెదురువచ్చి "గుడ్ మార్నింగ్ రామారావుగారు" అని అన్నాడు.

ఆయనకు ఆశ్చర్యం కల్గింది.

"నా పేరు నీ కెలా తెల్సింది" అని అడిగాడు.

"మీ మొహం చూడగానే ఇండియన్ అని తోచింది. మీరు చుట్టూచూస్తుండ బట్టి అపరాధ పరిశోధకులై వుంటారని అనుకొన్నాను. మీహాండ్ బాగ్ మీద పేరుచూస్తే తప్పక మీరై వుంటారను కొన్నాను.

*   *   *

"ఏరా చాకలీ పట్టు పారేసి ఇస్త్రీచేసినందుకు బిల్లు వ్రాసి ఇచ్చావు."

"ఔనండి! ఇస్త్రీచేసిన తర్వాతే అది పోయిందండి"

*   *   *

ఒక మిలటరీ హోటల్ బోర్డు ఇలాగుంది.

"బాపూజీ మిలటరీ హోటల్"

ప్రకటన: "ప్రతిరోజూ వేటపలావు శుక్ర, శని వారములు కోడిపలావు చేయబడును."

ప్రొప్రయిటరువద్ద:—




*   *   *

ఒక నౌకరు: జమీందారుతో ఇలాగన్నాడు.

"మార్కెట్టులోకి మంచి గుర్రాలు వచ్చాయండి"

జమీందారు: "అంత మంచివా"

నౌకరు: "చాల అందంగావున్నవి, మంచివి"

జమీ: "తెల్లవా? నల్లవా?"

నౌ: "అంత తెల్లవీకావు అంతనల్లవీకావు"

జ: "పొడుగ్గా ఉన్నవా? సాధారణంగావున్నవా?"

నౌ: "అంతపొడుగూకాదూ అంత పొట్టీకాదు"

జ: "ఆడవా? మొగవా?"

నౌ: "అంత ఆడవీకావు! అంత మొగవీకావు"

*   *   *

ఒక పుస్తక విక్రయశాల ఇలా ప్రకటించింది.

"పాఠక మహాశయులారా! త్వరపడుడు. కొలది ప్రతులే ఉన్నవి. కనుక వెంటనే తెప్పించు కొండి, లేకుంటే పూర్తిగా చెదలుతినేసిన పుస్తకాలే మీకు కొరుకును."

— టి. ఎ. చలపతిరావు, పి. యు. సి.

# తపోభంగము

నిశ్చలాత్మానుసంధాన నియతబుద్ధి
భక్తజన హృత్కమల లోకబాంధవుండు
హరుఁడు పోయెను హిమవన్నగాగ్రమునకు
తపము సలుపంగ నుపహతి తప్పుకొరకు. 1

ఇందుకళా కిరీటి సకలేశుఁడు తన్నుఁ దరింపఁజేయఁగా
నందుల వచ్చుటం దెలిసి యా నగరాజు ససంభ్రమంబుగా
ముందుగబోయి తా నెఱిగి మోదమెలర్పగఁ బూజజేసికన్
విందగు నొక్క కందరము విశ్వవిధాతకు చూపి వేడినన్. 2

కుసుమానేక పరీత సుందర లతాకుంజాన్వితోద్యానమం
దెసలారన్ మణిపట్టిక ప్రతితమై యింపై పిసాళించుచున్
పసకెక్కైన గుహాంతరంబున జగత్పాలుండు నిష్ఠంగొనెన్
అసమానంబగు చిత్తనిగ్రహముతో నాత్మానుసంధానతన్. 3

తాపస వృత్తి దాల్చిన యుదాసునికిన్ బరిచర్య సేయఁగా
రూపవతిన్ సులోచన సరోజముఖిన్ తిలపుష్ప నాసికన్
పాపవివాసినిన్ పరమ పావన మూర్తిని పార్వతిన్ సుతన్
రేపకడ మెలంగి పచరింపగ కొండల ఱేఁడు చెప్పినన్. 4

ఆగిరి రాజపుత్రి మనమందలరారెడు కౌతుకంబుతో
నాగధరున్ సపర్యల ననారతమున్ భజియించుచున్ వసం
తాగమ వేళనేమొ మనమందమితంబగు నార్తి నొందు వ
ర్షాగమ వేళనేమొ సుఖమందును శంకరు ధ్యానమందునన్. 5

ఎవని రూపము నాది మునివరులు తగ
నిశ్చల ధ్యానమున మనోనేత్రమందు
చూచి యానంద మధువును చూరగొందు
రట్టిరూపము సతికి ప్రత్యక్షమయ్యె, 6

కుసుమకోమలి మనమున నసమశరుఁడు
నూనశరముల నాటి పశుప్రవృత్తి
మిగుల నొవ్వగ జేసెను తగవుమాలి
బలముచూపుట అబలల పజ్జనొక్కొ ? 7

మనసిజ శాత బాణములు మానసవీథిని నిర్మథింపగా
తనులత వాడి తెల్లనయి తామరసానన యుమ్మలించుచున్
దినదినముం భవున్ మిగుల దీనముగాఁ బరికించు గాని యా
ననవిలుకాని చేత లవినష్టములయ్యెను మాని పాలిటన్. 8

అవ్విధంబున కాముడు క్రొవ్వి సాధు
హింస నొనరింప నారీవతంస మపుడు
శాప మొసగెను భావజు పాపకృతికి
అతనుఁడవు కమ్మనుచును చంద్రాస్య యపుడు. 9

తారకాసుర బాధను తలఁగఁజేయ
శంకరా పత్యముం గోరు సర్వసురలు
భుజగ ధారిని కామను పొందఁజేయఁ
కగంతుఁ బంపిరి యామని కలిసిచనగ. 10

భావజ మధుపులటఁ బాదమిడిరా లేదో
శీత నగ పరిసర సీమయెల్ల
నింపులుగులు కంగ నేపు మెరసి వసం
తమున కాట పట్టు తానగుటయు. 11



Intermediate : 1956 – '58 – 2 H. L. & 2 H. C.

చూత కుజంబులుల్లసిలె చూపు లకింపుగ, సోయగంబుగా
కూఁతలువెట్టు చుండెనట కోయిలలుం జిగురాకు గూళ్ళలో,
వాత పరంపరల్ చెలగిపారె సమోష్ణత, సంజవేళలన్
నూతన మాధురిన్ గవసె నూతనశోభలసందె నెల్లెడల్. 12

కెందామరలఁ గేరు చందాన నెలుగొందు
పాణియుగ్మము కుసుమభరితముగను,
చనుదెంచి భవుని పజ్జనునిల్చి గిరిసుత
'స్వామీగొను'డనుచు సరస మొప్ప
పలుకగా నటరాజు కలిగిఁ గన్గొనెనంత
నేసెను మదనుఁడు నేపుమిగిలి
పుష్పబాణమ్ముల, భువనాధి నాథుని
యీక్షణమ్ము నిలిచె నిందువదన
మోమునందు కాని మునినిగ్రహించెను
తనదుమనము, కామతత్త్వ మడఁగె,
కనెను దాగియున్న కంతు పొంతనెయున్న
మావి గున్న లోన మరుగువాని. 13

క్రోధ భీకరదృష్టి కన్గొనెనో లేదొ !
భస్మమైనాఁడు కాముఁడు; పజ్జనున్న
దేవతలు, సఖుఁడు, రతియు, దిగ్గురనగ
భవుఁడు నచ్చోటువీడి వేఁబయనమయ్యె. 14

— సోమయాజుల శేషగిరిశర్మ
([illegible])

# విజ్ఞాన తరంగిణి

భూమి పుట్టుక షుమారు 200 కోట్ల సంవత్సరములు.

మానవుని పుట్టుక షుమారు 100000 ,,

భూమి అడ్డకొలత 8000 మైళ్లు.

భూమి చుట్టుకొలత 24000 మైళ్లు.

ప్రపంచ విస్తీర్ణము 19,69,50000 చ॥ మైళ్ళు. జన సంఖ్య 250 కోట్లు.

భూమి విస్తీర్ణము 5,75,10,000 చ॥ మైళ్ళు.

నీటి విస్తీర్ణము 13,94,40,000 చ॥ మైళ్ళు.

సముద్రములోని దీవుల విస్తీర్ణము 19,10,000 చ॥ మైళ్లు.

భూమిపైనున్న నదులు, సరస్సులు 1000000 చ॥ మైళ్లు.

ఫలప్రదమగు భూములు 3,30,00000 చ॥ మైళ్ళు.

ఎడారులు 50,00000 చ॥ మైళ్ళు.

భూమి బరువు షుమారు 6592000000000000000000 టన్నులు.

ప్రపంచపు జనసంఖ్య 200,91,85,359 మంది.

ప్రపంచపు భాషలు 2,746 రకములు.

భూమి సూర్యునిచుట్టూ ఒకసారి తిరుగుటకు 365 దినములు, 5 గంటలు, 49 ని, 46 సెకండ్లు పట్టును.

భూమి వేగము సెకండుకు 18½ మైళ్ళు.

భూమి వేగము గంటకు 66,600 మైళ్ళు.

భూమికి, సూర్యునికి మధ్య దూరము 9,30,00000 మైళ్ళు.

భూమికి, చంద్రునికి మధ్య దూరము 2,39,000 మైళ్లు.

ఇప్పటికి రమారమి 50 కోట్ల సంవత్సరముల క్రితము చిన్న చిన్న జీవరాసు లుత్పన్నమైనవనీ, 17 కోట్ల వేళ్ళ క్రితము సముద్రపు మొక్కలూ, వెన్నెముక లేని ప్రాణులూ వుండేవని క్రమముగా జలచరాలూ, ఉభయ చరాలూ, సరీసృపాలూ, పాలు కుడిచే జంతువులూ బయటపడి యుండవలెనని శాస్త్రజ్ఞుల అంచనా!

సూర్యుని వ్యాసము 8,64,392 మైళ్ళు; చుట్టుకొలత 2,71,857 మైళ్ళు.

చంద్రుని వ్యాసము 2,160 మైళ్ళు.

భూమికంటే సూర్యగోళము 13,00000 రెట్లు పెద్దది.

మనకు చాల దగ్గరగానున్న నక్షత్రము 25,00000 కోట్ల మైళ్ళ దూరములో నున్నది.

అనగా షుమారు సూర్యునికంటే 3,00000 రెట్లు మైళ్ళ దూరమున నున్నది.

సెకండుకు వెలుతురు 1,86,000 మైళ్ళు పరుగెత్తును.

సెకండుకు శబ్దము 115 మైళ్ళు పరుగెత్తును.

200 అంగుళములదూరదర్శిని 1000000 మైళ్ళ దూరములోనున్న వస్తువును మైలులో చూపించును.

పెద్ద రైల్వేస్టేషను - 47 ప్లాటుఫారమ్స్ (న్యూయార్క్)

పెద్ద గ్రంథాలయము - లెనిన్ నేషనల్ లైబ్రరి 9000000 గ్రంథములున్నాయి (మాస్కో).

పెద్దపట్టణము - 8903942 జనాభా (లండను).

లండన్ రైల్వేస్టేషనులు 600; మోటారు బస్సులు 11000.

లండన్ సినిమా నాటకశాలలు - 345.

పెద్దగంట 198 టన్నుల బరువు (మాస్కో).

పొడవైనగోడ - 1500 మైళ్ళు (చైనా).

పెద్దభవనము - 102 అంతస్తులుగల ఎంపైర్ స్టేటు బిల్డింగ్ (అమెరికా).

ప్రపంచంలో గ్రుడ్డివారు 1250000.

ప్రపంచములో పశువులు - 70000000.

ఇండియా విస్తీర్ణము - 1808678 చ॥ మైళ్ళు.

ఇండియా భాషలు - 225 కలవు.

,, గ్రామములు - 700000 కలవు.

,, విధకులు - 1250000 కలరు.

ఇండియాలో వ్యవసాయదారులు - 249122449.

,, పశుసంపద - 255000000. ప్రపంచములో 1/3 వంతులు.

ఇండియాలో ప్రతిసంవత్సరము రోగాలతో మరణించువారు 3890000 మంది.

తెలంగాణా వైశాల్యం 45314 చ॥ మైళ్లు.

,, జనాభా - 10106197 మంది

తిమింగలము జీవితము - 500 సంవత్సరములు

తాబేలు జీవితము - 350 ,,

మొసలి ,, 300 ,,

ఏనుగు ,, 100 ,,

సంగ్రహాలు : యస్. విలియం పాల్,
II U. C.



# ప్రామిసరీ నోటు

దీ 32–19–1901,
రిక్కమగనివారం.

పచ్చనిబట్టవాని కుమారనామసంవత్సర త్రోవనెల్లు మిక్కిలి గయ్యాళియైన రిక్కమగనివారం రోజున ది రాజరాజ పూరితశత్రువునకు మాటకారిదాని మగని కుమారుడు వ్రాయించి యిచ్చిన ప్రామిసరీనోటు...

ఈ రోజున నా అవసర నిమిత్తం అనగా శరీరహీనుడగు నా పెద్దకుమారుని మీది కన్న నిమిత్తం మీవద్ద బదులు పుచ్చుకొన్న రొఖ్ఖం పూజాంతర సతాంతర సంఖ్యగలవి. ఇందులకు వడ్డీ రసావతి తండ్రియొక్క నడుమసంఖ్య యిచ్చి నోటు పుచ్చుకొందును.

ఇందుకు సాక్షులు :
1. యమపురికరిగిన వెంకయ్య,
2. బావిలోపడ్డ భూపతి, సాక్షురాలు.

దస్తూరి : సకము నేరినవాని తమ్ముని దస్తూరి.

---

# దాగుడు జంతువులు

(1) పాపాయి ఎందుకో కిల కిల నవ్వుచున్నది. (కోకిల)
(2) సంగనాచీ! మన బాబును ఎఱుగవా? (చీమ)
(3) ఓయీ! గవాక్షము తెరువుము. (యీగ)
(4) బాబూ! నీకు పూర్వపు లిపి తెలియునా? (పులి)
(5) ఇంటిలోని పకోడీలే రుచిగానుండును. (కోడి)
(6) "పాపమే కర్మము" "పుణ్యమే ఫలము" అని పెద్దలు చెప్పుచుందురు. (మేక)
(7) ఓసీ కనకా! కిటికీ తలుపులు తియ్యవే! (కాకి)
(8) ఒరే! రామూ! నీగో రింకను పెరుగ లేదా! (గోరింక)
(9) ఆహా! ఆ పూల పందిరి ఎంత రమణీయముగ నున్నది. (పంది)

— కె. యల్. లక్ష్మణరావు, ఇంటర్ సీనియర్.



Basilica of St. Antony, Padua.



Triumphal Arch : Austria.

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA



Coat of Arms – Bressanova – Italy.



Lake Garda – Italy.

( Four of our Students are studying in Medical College, Padua. )

# 'నిజానిజాలు'

ఎప్పట్లాగే ఆఫీసునుంచి వస్తూనే పోలీసుస్టేషన్ వైపు వెళ్లాను, ఏమైనా ఆచూకీ దొరికిందేమోనని. వెళ్ళగానే యిన్‌స్పెక్టర్‌గారి కేసి నమస్కారము పారేసి కుర్చీలో కూర్చుంటూ "ఏమండీ ఏమైనా తేలిందా వ్యవహారం? అంటూ 'Question Mark' ముఖం పెట్టాను." "ఏమీ చెప్పలేదండీ, ఐనా మీముందే ఒకసారి అడిగిచూస్తాను" అంటూనే సదరు ముద్దాయి 'రామి'ని రప్పించినాడు ఇన్‌స్పెక్టర్. 'రామి' దీనంగా, విచారములో వణకుతూ మాముందు నిలబడింది. ఆవిడ ఆకారం చూసేటప్పటికి నాకు నిజంగానే జాలివేసింది. ఐనా కంఠంలోలేని కఠినత్వాన్ని తెచ్చిపెట్టుకొని "నేరం ఒప్పుకుంటే ఇన్‌స్పెక్టరుగారు దయతలచి వదిలిపెడతారు, ఇప్పటికైనా ఒప్పుకో" అన్నాను ధీమాగా.

"నేనే పాపమ్మెరగనండి, నే నటువంటి మనిషిని కానండీ" అని సమాధానమిచ్చింది రామి. ఆమె కళ్ళల్లో నీళ్ళు బయటకురా ప్రయత్నించుట నేను గమనించాను. నా హృదయంలో జాలి తొంగి చూస్తూఉంది. అయినా మెత్తపడకూడదని నన్ను నేనే హెచ్చరించుకున్నాను. "ఈ దొంగటక్కులన్నీ కట్టిపెట్టు, పోలీసువారు సంకెళ్ళువిరగ తన్నుతారు. మర్యాదగా చెప్పు" అని బెదిరించాను. 'రామి' మాట్లాడలేదు. ఇల్లా మాటలతో యెందుకు చెబుతుందండీ? దెబ్బకు దెయ్యం వదులుతుంది. ఏయ్ సిక్స్టీవన్, దీన్ని లాకప్‌లో పడేయ్" అని ఘర్జించాడు యిన్‌స్పెక్టర్. రామిని తీసికొనిపోగానే "ఏమిటి ఉపాయం" అన్నాను. "ఇల్లాంటివాళ్ళ సంగతి మీకు తెలియదండీ, యిలాంటివాళ్లను చాలా మందిని చూశాం. మీకెందుకూ రేపు ప్రొద్దునకల్లా చెప్పించకపోతే అడగండి" అన్నారు యిన్‌స్పెక్టరు గంభీరముగా. నాకు అల్లా ఉత్తపుణ్యానికి రామిని బాధపెట్టుట నచ్చలేదు. పోయిన వస్తువేదో పోయింది, దానికోసం 'రామి' మీద అనుమానపడి దాన్ని అల్లరిచేయటం నాకు ఇష్టములేదు. కాని నాల్గు వందల రూపాయల గొలుసు, ఆపైగా మా శ్రీమతికి దానిపై యెనలేని మక్కువ, ఈ గుమాస్తాగిరిలో అనుకోని అవాంతరాలకు విష్ణుచక్రంలా అడ్డుకుంటుంది బాపయ్యశెట్టిదగ్గర తాకట్టుగా నిలబడి. ఆలోచిస్తూ యిన్‌స్పెక్టరుదగ్గర శెలవుతీసికొని బయలుదేరాను.

రామి దొంగతనం చేసింది అనే నమ్మకం నాకేమాత్రం లేదు. అయినా మా శ్రీమతి స్టేట్‌మెంటు మీద ఆధారపడి 'రామి'ని దోషిగా నిర్ణయించాల్సి వచ్చింది. మా ఆవిడ వాఙ్మూలమిది. "నే నేమో బజారుకు కూరగాయలకు వెళ్ళానట, ఆవిడగారికి సీతమ్మగారి వద్దనుండి పిలుపు వచ్చిందట, ఆవిడ త్వరగా వంటచేసి నన్నాఫీసుకు పంపించి తను సీతమ్మగారితో లోకాభిరామాయణం మాట్లాడుకోవచ్చుకదా అని ఆదరాబాదరా ముడికట్టుకుంటోందట. పెరట్లో రామి అంట్లుతోమి యింట్లో పెట్టి గడపదగ్గర తచ్చాడుతోందట. అంతలో తను ముడికట్టుకొని పెరట్లోనుంచి యింట్లోకొచ్చి "ఏమే 'రామి' పనయ్యిందా? అంటే అయిందమ్మా అ...యింది అని నసుగుతూ గొణిగిందట. ఐనా దాని కంగారు పట్టించుకోకుండా బొగ్గులకుంపటి అంటించేందుకు కాగితాల కోసం, నా ఆఫీసు గదిలోకి వెళ్ళిందట. తరువాత గొలుసు పెట్టుకుందామని చూద్దామంటే కనిపించ లేదట". ఈ మాటలమీద ఆధారపడి స్టేషనుకు రిపోర్టు యివ్వటం, రామిని అరెస్టుచెయ్యటం క్రమేణా జరిగినవి. కాని నాకు ఏమిటోగా ఉంది. 'వెధవ గొలుసు పోతేపోయింది. రామిని వదిలేస్తే బాగనిపిస్తోంది. అనవసరముగా ఒక ఆడది అవమానించబడటానికి కారణం నేనేమోనని ఊహించుకొని బాధ పడుచున్నాను. ఆవిడ ఉసురు తగులుతుందేమోననే

భయం నన్ను ఆవేదన పరుస్తుంది. నేను కళ్ళతో నే చూస్తేనే తప్ప ఏ విషయాన్నీ నమ్మను. నా భార్య చెప్పి 'రాము'మీద రిపోర్టు యిప్పించిందేగాని, నాలో నేను ఆలోచనా పరంపరలమధ్య ఖూనీ అయిపోతున్నాను. అనుమానించి ఎవ్వరిమీదైనా అపవాదులు వెయ్యటం అంటే నాకు మహాభయం. శంకించుట ఒక పెద్ద జబ్బని, ఈర్ష్య, ద్వేషాలు, అనుమానానికి మార్గాలని మా మాస్టారు చెప్పిన మాటలు నాకు బాగాగుర్తు. అలా అనుమానించే ఒకప్పుడు ఒక షాక్ తిన్నాను. ఆరోజునుంచీ ఈరోజువరకూ ఎవరన్ని విధాల చెప్తున్నా ఆసంగతి చెప్తేనవో నాకళ్ళతో చూస్తేనేగాని నమ్మను. ఆరోజున నే నూహించిన నష్టం నా హృదయాన్ని మార్చివేసింది. ఆ సంగతి తలచుకుంటే యిప్పటికికూడా నాలిక తిరుగుతుంది. హృదయాందోళన చెలరేగుతుంది. శరీరం వణకి పోతుంది. నా నీచపు ఆలోచనలకు, నైతిక దుస్థితికి నేనే సిగ్గుపడి భయకంపితుడనై పోతాను.

* * *

అది పదేళ్ళనాటి సంగతి. నేను డిగ్రీ చేతపుచ్చుకొని, వివాహం చేసుకొని మామగారి పలుకుబడిమీద తాలూకా ఆఫీసులో ఉద్యోగం సంపాదించుకున్న మొదటి రోజులు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు 'టీ' త్రాగి సిగరెట్ ముట్టించి మా నాయుడు గారింటివైపు బయలుదేరాను. మా వీధికి అవతల వీధిలో వాళ్ళ యిల్లు ఉన్నది. నాయుడు నాకు బాల్యకాలపు మిత్రుడు. అప్పుడు మాలో కోపాలూ, తాపాలూ రగుల్కొంటూ మమ్మల్ని దూరంచేస్తూ ఉండేవి. కొంచెం వివేకజ్ఞానం పెరిగింది, పెద్ద వాళ్ళయినాము. ఇప్పుడు సన్నిహితులమై సరదాగా కాలక్షేపం చేస్తున్నాము. నాయుడుకూడా పెళ్ళి చేసికొని 'Postal Department' లో ఉద్యోగము చేస్తున్నాడు. ఇంకా పిల్లా జెల్లా బాదరబందీ లేదు. వాడూ సీతా మాత్రం చిలకా గోరింకల్లా కాపురము చేస్తున్నారు. రోజూ మేమందరమూ క్లబ్బులో కలిసికొని కాసేపు లోకాభిరామాయణం మాట్లాడుకునేవారము. రెండురోజుల నుంచి వాడు కనపించకపోవుటవలన ఏమి జరిగిందో, ఏమిటో తెలిసికోవాలని వా ఇంటివైపు బయలుదేరాను. తలుపు వేసివున్నది. ప్రక్కన కిటికీ కొంచెము వారగా తెరచి ఉన్నది. 'ఒరే నాయుడూ' అంటూ కిటికీ దగ్గరకు వెళ్ళాను. లోనికి చూశాను. ఒక్కసారి నిశ్చేష్టుడనైపోయాను. నాకు ఏమిచేయాలో తెలియలేదు. ఆవేశం, ఆందోళన, భయం నన్ను ఆవరించాయి. ఆ దృశ్యాన్ని చూడలేకపోయాను. నాయుడి భార్య అలాంటిదని నే నెప్పుడూ అనుకోలేదు. పట్టపగలు ఎవ్వడితోనో మంచంమీద కూర్చొని కబుర్లు చెబుతోంది. ఇద్దరూ సరదాగా నవ్వుకుంటున్నారు. నేను మెదలకుండా వచ్చేద్దామనుకున్నాను. కాని నేను ఆ సీతమ్మ కళ్ళల్లో పడటంతోనే ఆవిడ లేచి వచ్చింది. ఇక మాట్లాడకపోతే బాగుండదని "నాయుడు వున్నాడా?" అన్నాను. "లేరండీ ఊరు వెళ్ళారు" అని సమాధానమిస్తూనే తలుపుదాటుకు చేరింది. ఆ క్రొత్తముఖం నవ్వుతున్నవాడల్లా తక్కున ఆగి, 'ఎవ్వడీ నాయుడు ఫ్రెండ్' అన్నట్లు కోతి ముఖం పెట్టాడు.

నాకా రోజున జరిగిన ప్రతి సంగతీ తు. చ. తప్పకుండా గుర్తుంది. నాకిప్పుడా దృశ్యము చాలావేదన తెచ్చిపెట్టింది. ఆ సీతమ్మను సాక్షాత్తూ సీతమ్మే అనుకున్నాను. కాని తేనెపూసిన కత్తి, పయోముఖ విషకుంభము, గోముఖవ్యాఘ్రము అని తలచలేదు. నాయుడ్ని ఎంతచక్కగా మోసగిస్తూ వచ్చింది. ఆ రోజుతో ఆవిడ ఆటకట్టించాల్సిన బాధ్యత నామీదపడిందనుకున్నాను. అట్లా ఆలోచిస్తూ క్లబ్బువేపు నడక సాగించాను. ఆ మాడుముఖం సీతమ్మతో మాట్లాడుతున్న దృశ్యం నా కళ్ళయెదుట కన్పిస్తున్నది. వాళ్ళను గురించిన ఆలోచనలే నాలో దొర్లుతూ ఉన్నవి. వాడు ఎంత గుండెనిబ్బరమైన వాడు, నన్ను చూసి వాడేమన్నా జంకాడా? ఆమె మాత్రం, నిండుకుండల్లే ఏమన్నా తొణికిందా? 'ఊళ్ళో లేరండీ' అని ఎంత ధీమాగా చెప్పింది. ఇట్లా ఆలోచిస్తూనే వున్నా. చేతిలో సిగరెట్టు చుర్రుమని కాలింది, సైకిలుచక్రం నా మడమెక్కింది. "బుద్ధి లేదటయ్యా రోడ్డుకడ్డంగా నడుస్తూ సైకిలు మీద పడతావు?" అని కళ్ళెర్రజేసి నా కళ్ళమైకం వదలగొట్టాడు కాలేజీ కుర్రవాడు. నా పరధ్యానానికి నాలో నేనే నవ్వుకున్నా. కాని మరల అదే దృశ్యం, అదే తలపు...నడక తొందర చేశాను. క్లబ్బుకు తొందరగా చేరాలనే హృద్వేగానికి గురయ్యాను. ఎందుకు నా కీ ఆరాటం? నాయుడు నాకేమవుతాడు? నాకూ, అతనికీ ఏమిటి సంబంధం? ఏదో కాస్త మిత్రుడు, ఇవ్వాళా రేపూ యిక్క

దున్నంతవరకూ కలిసి ఉంటాము అంతేగా! వాళ్ళెట్లా గంగలో దూకితే నాకేం? నేనెందుకింత ఆలోచనలో మునిగిపోయ్యాను. నా బుర్ర వేడెక్కిపోయింది. నాలో తొందరనేది పరిగెత్తుతున్నది. ఎందుకీ తొందర? అని నేనే ప్రశ్నించుకున్నాను. నీరసంగా కాళ్ళీడ్చుకుంటూ బయలుదేరాను. నాకెందుకీ నీరసం? అనే ప్రశ్న తలయెత్తింది.

'నీరసంకాదు హుషారు' అని అంతరాత్మ నన్ను ఉత్ప్రేరితుణ్ణి చేసింది.

'నాకెందుకు హుషారు' తెల్లపోయాను, సిగ్గుపడ్డాను.

క్లబ్బులో వాళ్ళకీసంగతి చెబుతాను గొప్పడిటెక్టివ్ ననుకుంటారు' జవాబిచ్చింది అంతర్వాణి. నా స్నేహితుణ్ణి దబ్బకెక్కించాలనుకోవటం ఎంత నామర్దా.

నా మానసిక బలహీనతకు నేనే సిగ్గుపడ్డాను.

'స్నేహితుణ్ణి దబ్బకెక్కించటానికి కాదు, పవిత్ర ప్రేమ, ఆదర్శ వివాహము అని చెప్పుకొని, మానవలోకానికి కళంకము తెచ్చే వేషధారుల్ని రూపుమాపుటకు' అని నాకు నేను సంతృప్తి పడ్డాను.

'అబద్ధం, అంతా వట్టిది, తొందరపడబోకు' అని అంతరాత్మ ఎదురుతిరిగింది.

'ఛీ' వెధవ అంతరాత్మ నన్ను చిన్నబుచ్చటమే దానికి సరదా' అనుకున్నాను.

'క్లబ్బులో చెప్పవద్దు' అని అంతరాత్మ 'ఎందుకని' అని నేను.

'నీవింకా అనుమానపడటమేగాని నిజం తెలియదు' అన్నది అంతరాత్మ.

"కాను, కళ్ళతో చూసినదానికి అనుమానమేమిటి, యింత ఘోరమైన విషయాన్ని నేను సహింపజాలను. ఈ విషయాన్ని క్లబ్బులో చెప్పాలి. చెప్పకుండా ఎట్లా? "మేము ఆదర్శ ప్రేమికులము, పరస్పరమూ ప్రేమించుకొని వివాహము చేసుకున్నాము. ఆదర్శ దంపతులము" అని చెప్పుకునే సీతా నాయుళ్ళ నోరు మూయించే దెట్లా? అనుకున్నాను.

"నాయుడు స్నేహితుడన్నావుగా యింతవరకూ" అంతరాత్మ. దానిమాట లెక్కపెట్టలేదు. ప్రతివాళ్ళ మనస్సులో ఆలోచనలు యిట్లా బయటపెడితే నా ఆలోచనలకంటెకూడ అసహ్యంగానే ఉంటాయి. అంతరాత్మను నోరుమూయ్యమన్నాను. క్లబ్బుకు చేరాను. నేను వెళ్ళేప్పటికి రామనాథం, బుల్లెబ్బాయి, బుచ్చిబాబు తదితర మిత్రబృందం అంతా ఉన్నారు. వాళ్ళందరూ యీ సంగతే చెప్పుకుంటున్నారు. ఈ సంగతి వాళ్ళకు నాకంటే ముందే తెలిసింది. తలచుకున్న దానికంటే ఎక్కువే చెప్పారు. రామనాథం అప్పుడే అంటున్నాడు "నేను వస్తూంటే ఎవడికో కాఫీ యిస్తుందిరా! వాడేమో ఈజీ ఛైర్‌లో కూర్చుని దర్జాగా సిగరెట్ కాలుస్తూ అందుకుంటున్నాడు. నేనా దృశ్యం చూడలేకపోయాన్రా బుచ్చీ." "నాయుడంటే అంత ప్రేమ చూపేది ఈ బుద్ధి ఎట్లా అబ్బిందిరా" అని ఒకడూ, "అబ్బాయీ పాలెం పశువులే అంత, దానిబుద్ధి అలాంటిది, వాళ్ళ మేనత్త మొగుణ్ణి వదిలేసిందట! వంశపారంపర్యం కొన్ని గుణాలు వస్తాయట" అని మరొకడు; "ఓరేయ్ ఆ సీత సాక్షాత్తూ పతివ్రతల్లోనుంచి పట్టుకొచ్చినట్లు ఫోజు పెట్టేదిరా?" అంటూ నవ్వుకుంటూ మాట్లాడుతుండేసరికి సాయంత్రం 5-30 అయింది.

హఠాత్తుగా నాయుడు మా సంభాషణలో కూడి పడ్డాడు. "ఏమిటూ మహాహుషారుగా ఉన్నారు, నాకు కొంచెం చెప్పకూడదూ?" అన్నాడు నవ్వుతూ. ఎవరిగురించైతే మేము మాట్లాడుకొనుచున్నామో ఆ కోతి ముఖము నాయుడు ప్రక్కనే నిలుచున్నాడు. మా అందరిముఖాలు తెల్లబోయాయి. మేము సరిగా తేరుకోకముందే "ఈయన మా పెదబావమరది, మద్రాసులో బి. ఏ. చదువుతున్నాడు. శెలవుల్లో వాళ్ళ చెల్లెలనుచూసి పోదామని వచ్చారు" అని పరిచయం చేశాడు. మా ముఖాలు సున్నంకొట్టిన గోడల్లాగా తయారైనాయి, మేము స్తంభించిపోయాము. ఆనాటినుంచీ ఈనాటివరకూ నేను నా మనస్సును నమ్మలేకపోతున్నాను. నిజానిజాలు తెలుసుకోలేకపోతున్నాను. ఏది తప్పో, ఏది ఒప్పో నిర్ణయించే యింగితజ్ఞానం నాలో నశించింది. అపోహాలను, అనుమానాలను ఆనాటితో అరికట్టాను. అబద్ధాన్ని నిజంగాను, నిజాన్ని అబద్ధంగాను శంకించుట నా మనస్సుకు పరిపాటైపోయింది. అందుకనే పదేళ్ళ తరువాత నేను రాముని అనుమానించుటకు భయపడుతున్నాను. ఇన్‌స్పెక్టర్ రాముని కొట్టి చెప్పిస్తానంటే భయంగా ఉంది. ఆవేదనా, ఆరాటం ఎక్కువైనవి. శరీరం వేడి నిట్టూర్పులతో మండిపోతున్నది.

ఇట్లా ఆలోచిస్తూ యింటికొచ్చి ఆరుబయట పడక కుర్చీలో కూర్చున్నాను. బెల్లు మ్రోగించుకుంటూ హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి ప్రత్యక్షమైనాడు. "ఏమన్నా ఆచూకీ" అన్నాను, "రెండు తన్నేసరికి నిజంచెప్పింది సార్, కంసాలి బంగారయ్యకు వంద రూపాయలకు అమ్మిందట; వస్తువు స్వాధీనము చేసుకున్నాము. బహుశా రేపు మీ వస్తువు మీకు అందిస్తారేమో" అంటూ కాఫీడబ్బులకు చేయిజాచాడు.

మనసులోని ఊహకు నవ్వి ఒక్కసారి సిగ్గపడ్డాను.

రచయిత : బొమ్మారెడ్డి వెంకటరెడ్డి,
IV B. A.






'PEACE'

— P. Singh.

# రాజాపురు - రాఖీ ఉత్సవ్

౧

భారతావనిలో అనాదినుండీ జరుపుకొంటున్న ఉత్సవాలలో రాఖీ ఉత్సవం ఒకటి. దీనిని శ్రావణ పూర్ణిమరోజున జరుపుతారు. ఈ ఉత్సవం ఎక్కువగా ఉత్తర భారతంలో ప్రసిద్ధిగాంచింది. దక్షిణ భారతంలో యీ శ్రావణ పూర్ణిమ ఉత్సవాన్ని విభిన్న నామాలతో జరుపుతుంటారు.

ఈ ఉత్సవం అతి ప్రాచీనమైనది. అంటే దీని మహాత్మ్యం మనం గొప్పగా భావించే పురాణాలలో కాన్పిస్తుంది. దేవాసుర యుద్ధంలో ప్రతిసారి దేవతలు ఓడిపోవటం, రాక్షసులు విజయాన్ని పొందటం జరుగుతున్నది. "మన ఓటమికి కారణం ఏమిటి?" అని దేవతలందరూ సమావేశమై చర్చించుకొన్నారు. దాని ఫలితమే వారు రాఖీ ఉత్సవాన్ని జరుపుకొని ఆత్మీయతను పెంపొందించుకొన్నారు. విజయలక్ష్మి పొందారు. ఈ విషయాన్ని మన పురాణాలు చాటుతున్నాయి. "మనలో కొందరనవచ్చును- పురాణాలు పుక్కిటి పురాణాలు - ప్రాచీనమైనవి. నమ్మశక్యం కానివి" అని వాటిని వదిలేద్దాము. మహాభారతాన్ని పరికించి చూద్దాం. దానిలో కూడా ఈ ఉత్సవాన్ని చూడగలుగుతున్నాం. అర్జునుడు శ్రీకృష్ణ పరమాత్మకు రాఖీని కడతాడు. శ్రీకృష్ణుడు ఫల్గుణికోర్కె తీరుస్తాడు. ఈ విషయాలు సరే ప్రాచీనమైనవని వదిలేసినా కనీసం చరిత్ర అన్నా నమ్ముతాం కదా? మన ప్రాచీన హైందవచరిత్ర తిలకిద్దాం.

క్రీ. పూ. 3 వ శతాబ్దం చరిత్రలోని సంఘటనలు పరిశీలిద్దాం. అప్పటికి దేశం ఏకచ్ఛత్రాధిపత్యం వహించి యుండలేదు. ఉత్తరప్రాంతం విభిన్న రాజ్యాలుగా చీలి స్వతంత్రంగావున్నాయి. మగధను మహాపద్మనందుడు పరిపాలిస్తున్నాడు. తక్షశిలరాజు అంభి. పాంచాల ప్రభువు పురుషోత్తముడు.

చరిత్రలో పురుషోత్తముడు ఈ రాఖీ ఉత్సవానికి ఎంత ప్రాముఖ్యం యిచ్చాడో పరిశీలిస్తే ఈ ఉత్సవం జరపటంలోగల ఉద్దేశం అవగాహనవుతుంది.

* * *

శ్రావణ పూర్ణిమరోజున ఉత్తరభారతంలో అక్కచెల్లెళ్ళు అన్నదమ్ములకు రాఖీలు కుడిచేతికి కడతారు. అప్పుడు వారి కోర్కెలను ఎంత కష్టమైనవైనా సరే తీరుస్తారు అన్నదమ్ములు. ఆపదలో చిక్కుకున్నవారు ఎవరైనా (ముఖ్యంగా చిక్కుకునేది అబలలు కాబట్టి వారు) ఒక వీరునకు రాఖీకట్టినా లేక రాఖీని సందేశంగా పంపినా ఆ వీరుడు ప్రాణాలనైనాసరే త్యజించి వారిని సంరక్షించటానికి కృషిసల్పుతాడు.

దీనివలన గాఢమైత్రి, అనురాగం, ఆత్మీయత, సుహృద్భావం ఏర్పడతాయి.

౨

పాంచాల రాజభవనమంతా హడావుడిగా వుంది. ఎవరినిచూచినా పనితొందరలో మునిగితేలుతున్నారు. అందరి వదనాల్లోను సంతోషరేఖలు మెదలుతున్నాయి. భవనమంతా భటవర్గంతో నిండి కిటకిటలాడుతోంది. సైన్యం అంతా యుద్ధానికి సన్నాహం చేయబడింది. అందరూ పురుషోత్తముని రాకకోసం వేచియున్నారు.

పురుషోత్తముడు సభాభవనం ప్రవేశించాడు. అందరూ గౌరవం చూపి ఎవరి ఆసనాలు వారు అధిష్ఠించారు. పురుషోత్తముడు ఆసనం దిగి యుద్ధ పరిస్థితులను విపులీకరించటం మొదలెట్టాడు.

"అనుకొన్న ప్రకారం విజయ యాత్రాదినంగా యీ శ్రావణపూర్ణిమ నిర్ణయించుకొన్నాం. యవన అపార సేనావాహిని జీలంనదికావలి ఒడ్డున విడిసినది మనలో ఐకమత్యం నశించింది. మన సోదరప్రభువు

"మిమ్మల్ని రక్షించి నాకు ప్రాణభిక్ష, ప్రేమభిక్ష పెట్టమని పురుషోత్తముని అర్థించాను; దాని ఫలితమే యిది."

"నీవు చెప్పేదంతా వింతగావుంది. అసలు ఏమిటో చెప్పు?

"ఆరోజు శ్రావణపూర్ణిమ. భారతీయులు రాఖీ పుత్సవం జరుపుకొంటారు. నేను పురుషోత్తమునికి రాఖీ కట్టాను. నన్ను చెల్లెలుగా భావించి నా కోర్కె తీర్చాడు" అని ఆరోజు జరిగిన సంగతంతా రాజ్ఞి ఉత్సవ మహిమఅంతా విశదంగా చెప్పింది. వెంటనే పురుషోత్తముని సంకెళ్ళు తొలగించబడ్డాయి. అలెగ్జాండరు చిన్నబుచ్చుకొన్న వదనంతో తన ఓటమిని అంగీకరించాడు; పురుషోత్తముని రారాజువలె గౌరవించాడు.

ఆ సాయంత్రం ప్రేమికులిద్దరూ జీలం నది యిసుక తిప్పలో చల్లని పిల్లవాయువులు పీలుస్తూ స్వేచ్ఛా విహారం చేశారు.

— ఎ. చంద్రమౌళి,
*III B. Sc. (ఫిజిక్సు)*





Arrival



N. C. C. Guard of Honour.



College Band



During Principal's Report.



At the Sports.



Guests.

College Day : Presided over by Sri K. Raghuramaiah, Union Deputy Minister for Defence.

*Photos : Matha Studio*

# పోతన - భాగవతము

ఆంధ్రావని ఎందరో మహాకవులను కన్నతల్లి. అట్టి మహాకవులలో పోతనామాత్యుం డొకడు. ఈతడు 15 వ శతాబ్దమునందలివాడు. ఈతని జన్మస్థలము ఓరుగల్లు. ఈతడు గొప్ప రామభక్తుడు. పోతన తన భాగవతమును శ్రీరామునకే యంకితమిచ్చెను. ఈతనికి "సహజపాండిత్య" అని బిరుదుకలదు.

పోతనామాత్యుండును, శ్రీనాథకవియును సమకాలికులు. వీరిరువురును బావమరదులని ప్రతీతి కలదు. శ్రీనాథుండు "కవిరాజు", "పోతన మహాకవి". కవిరాజు రాజాశ్రయము నాశించెను. పోతన రాజాశ్రయమును తిరస్కరించెను. కడుబీదతనము ననుభవించుటకైనను మహాకవియొప్పబడెను గాని రాజాశ్రయమును తిరస్కరించెను. మహాకవి పోతన "ఇమ్మనుజేశ్వరాధముల"నని అప్పటి నరనాథులను తిరస్కరించెనుగూడ. సర్వలోకైక రక్షకుండగు శ్రీరాముని తలచి తన జీవితనౌకను నడపెను. కాని తన కాశ్రయమిచ్చిన సర్వజ్ఞశింగభూపాలుని మరణానంతరము శ్రీనాథుని జీవితము కడు దుఃఖమయ మయ్యెను. కాని పోతనజీవితమునం దెంతమాత్రము మార్పురాలేదు. ఒకనాడు సర్వజ్ఞసింగభూపాలుండు పోతనను తాను రచించిన భాగవతమును తన కంకిత మీయమని యడుగగ పోతన నిరాకరించెను. అంతట సర్వజ్ఞుడు కోపభరితుడై పోతనను బంధించి పట్టి రమ్మని ఆజ్ఞాపించెను. అంతట పోతన మహాకవి తన ఆరాధ్య దైవమైన శ్రీరాముని ఆరాధింప, ఆ భగవంతుడే ఎలుగుబంటి వేషమునవచ్చి సర్వజ్ఞుని భటులను పారద్రోలి పోతనను రక్షించెనని లోక ప్రతీతి. ఏమయినను, "మహాకవి" కాలమును జయించెను. "కవిరాజు" కాలమునకు లొంగెను.

ఆ మహాకవిని కన్నులార చూడుడు. "రాకానిశా కాలంబున నభ్రంకష శుభ్రసముత్తుంగ భంగయగు గంగకుం జని క్రుంకులిడి వెడలి మహనీయ మంజుల పులిన ప్రదేశంబున మహేశ్వర ధ్యానంబు సేయుచు, కించి దున్మీలితలోచనుండై ............ వల్లీయుత తమాల వసుమతీ ముఖంగి బలువిల్లు మూపున బరగు వాని......జూచుచున్న మహా భక్తుని జూడుడు. ఆ ముఖమున నెట్టిశాంతి ముట్టిపడుచున్నది!

మొగలులమూక, తైమూరుచే నడపబడు దేశము దోచుకొనుచుండెను. రామానంద కబీరుల నానా స్మృతి బోధన ఉత్తరమునుండి వినవచ్చుచుండెను. పోతన పూర్వాంధ్ర వైభవమును స్మరించినాడు. అంధకారమున మునిగియున్న వర్తమానమును పరీక్షించినాడు. భావపరిణామము నూహించినాడు. రాజుల దుర్వృత్తములను దిలకించినాడు. జగత్స్వరూప మెప్పటికప్పుడు మారిపోవుచుండెను. ఆత్మావలోకనముచే చిత్తశాంతి చేకూర్చుకొనెను. మతద్వేష సందర్భమున శివవిష్ణు భేదము సన్నగిల్లినది. తన మతము "చేతులారంగ శివుని బూజింపు"టయును, "నోరు నొవ్వంగ హరికీర్తి నుడువు"టయును, "దయయును సత్యంబు లోనుగా దలచు"టయును అని నిర్ణయించుకొనెను. శివపూజ నిత్యము మనసున జరుగుచున్నది. ఒకదినమున పోతన చల్లని వెన్నెలలో గోదావరి ఇసుక తిన్నెలపై బరతత్త్వమును మహేశుని ధ్యానించుచున్నాడు. అంతట "శ్రీ మహాభాగవతంబు దెనుంగు సేయుము నీకు భవబంధములు తెగు"నను అశరీర వాణి వినబడెను. అంతట అప్రయత్నముగ పోతన యనుకొన్నాడు.

"ఒనరన్ నన్నయ తిక్కనాది కవులీయుర్విన్
బురాణావళుల్
దెనుగున్ జేయుచు మత్పురాకృత శుభాధిక్యంబు
దా నెట్టిదో
తెనుగున్ జేయరు మున్ను భాగవతమున్ దానిం
దెనింగించినా
జననంబున్ సఫలంబుజేసెద బునర్జన్మంబులేకుండగన్"

పునర్జన్మము తనకును లేదు; కృతికిని లేదు. యథా మూలముని తెనిగించుట పద్య రూపమున భారతమునకు తటస్థించినది. రామాయణ మునకెన్నో లెక్కయే లేదు; ప్రతి పండితునికి నదే పని. కాని భాగవతమున కట్టి గతిలేదు. మహాత్ముని వాక్యము లమోఘములు. భారత రామాయణములకు గల్గిన పునర్జన్మ భాగవతమునకు ముమ్మాటికిని లేదు.

భగవత్తత్త్వార్థ ప్రతిపాదనంబునందు "గీత"కు బిమ్మట "భాగవతము" లోకోత్కృష్టమైన గ్రంథ రత్నము. దానిని మూలానుసారముగ దెన్గించుటకు "నిస్తుల మేధా విస్ఫురిత నిరంకుశ కవితా వేగంబు" గల కవికి దప్ప నొరుల కసాధ్యము. ఇక పోతన్న గారి భాషాంతరీకృతి ఎట్టిదో పరికింతము. (1) మూలార్థములు గూఢముగ నున్నచోట శ్రీధరీయ వ్యాఖ్య ననుసరించి వానిని తేటతెల్లము గావించుట, (2) పలయు కడల టెక్కు వ్యాఖ్యాన పదంబులనే తెలుగున జొప్పించుట, (3) సరసంబులుగాని కథాంశముల సైతము రసవత్తరముగ రచించుట, (4) కవితా వైచిత్ర్యమునకు ననువుపడని వేదాంత సూక్తుల మృదుపద ఘటనచే దెనుంగున మనోహరముగ జేయుట, (5) మూలమునం దిసుమంతయేనను విడువక విపులీకరించియు, పాఠకుల చిత్తము నాకర్షించు నటులను, కావ్యఫక్కి కనుకూలించునట్లు వ్రాయుటయు ఈతని కవిత్వ ముఖ్యాకర్షణమై విలసిల్లెను. భాగవతము కేవలము ఆంధ్రీకృతముగాక స్వతంత్ర మహాకావ్యరూపము దాల్చినదని అంగీకరింపక తప్పదు.

పోతన, నన్నయ, తిక్కనల యర్థస్వారస్యాన్వయ సౌలభ్యంబులను ఏక రస ప్రవాహమున నిల్పు కొన్నాడు. ఈతని కవిత్వము భక్తిరస ప్రధానమై యొప్పారెను. యతి ప్రాసల యందు నెవకికోలు గాన్పింపక, తగు స్థలములందు సరస పదాభినివేశము చేసెను.

శ్రీ వెంకట నారాయణరావుగారు తమ "ఆంధ్ర వాఙ్మయ చరిత్ర" యందు పోతన భాగవతమును ఒక్క వాక్యంబున నిట్లు వర్ణించెను.

## పోతన కమనీయ కవితా కల్పశాఖి

భాగవత ప్రథమ స్కంధమున నశ్వత్థామావమాన కలి నిగ్రహంబులలో భయానక భీభత్స రసంబులను, కృష్ణస్తవ శుకసందర్శనంబుల శాంతరసంబులను, కృష్ణ నిర్యాణ వార్తా దుఃఖ సందర్భమున కరుణ రసంబులను ప్రోదిసేయు మొలకెత్తి యుత్పన్నంబులు గాక నిల్చిన ద్వితీయ తృతీయ చతుర్థ స్కంధ భాగంబుల మైత్రేయ విదుర సంవాద ధ్రువాద్యుపాఖ్యాన కపిల జనన కథాదికంబులందు వెలయు తత్త్వసుట్టంబులందలి భక్తి భావైకద్యోతకంబగు నద్వైతసరణి నిరూపించుటలోని విషయ విపులీకరణ నైపుణ్యంబులచే బలిసి సప్తమస్కంధంబున నవరసంబులకు దావలంబైన ప్రహ్లాద చరిత్ర యందలి మంజులతా మహనీయ పద్య జాలంబుల నిగ్గులుదేరి పల్లవించి అష్టమస్కంధంబున శబ్దార్థాలంకార విశిష్ట దురాక్షర శైలి శాఖోపశాఖలం బెట్టి నానావిధానూన కల్పనా కోరకంబుల జిగిచే రహించి, నవమస్కంధమున వివిధ రాజవంశ చరిత్ర మూలార్థ కోమల వాక్య కలకంఠ మధురిమ నెసగి - గంగా ప్రవాహావతరణ రామకథా ప్రభృతి విషయలందలి మధుర శబ్ద మకరందమును వహించిన భావ పుష్పముల జూచి సురభిళమై - దశమ స్కంధంబున సర్వ రసౌత్కృష్ట్యము ప్రదర్శించుచు, భరత శాస్త్రాదిక పరిచయమును, శిశులీలాదిక మానవ ప్రకృతి విజ్ఞాన ధౌరంధర్యమును, యుద్ధ ప్రభృతి రాజకీయ కార్య విజ్ఞానము నొక్కుమ్మడి గ్రుమ్మరించుచు, రాసలీలా, జరాసంధ వధ, గోపికాలాప, రుక్మిణీ కల్యాణ, ముచికుంద కథాది సత్ఫలంబుల బండి, పండిత పామర భేదంబు లేక, నాంధ్ర మహాజనుల కందరకు సర్వకామదోహనంబై చెన్నారినది."

ఇతని కవితలో నుభయరేఫ మైత్రియు, ద్రుతసంధియు నను వ్యాకరణ దోషములు కలవందురు. కాని వ్యాకరణదోషము లితనివి కావనియు, నితరపూరిత కృతుల నున్నవనియు, కూచిమంచి తిమ్మకవియు, గుప్తార్థ ప్రకాశికాకారుడును నిరూపించిరి. ఏమైనను దోషములు గ్రంథాన్వేషకులకే కన్పించును గాని, పాఠకులకు, భక్తులకు "సుధావర్షము"లుగా నుండును.

పోతన్న యందలి ముఖ్యవిషయంబులలో వర్ణనా వైశద్య మొకటి: "ఇంతింతై వటు డింతయై"అను పద్యము చూడుడు. భావము ననుసరించి శైలినడచు టింకొకటి. "వరగోవింద కథాసుధా" యను పద్యము ఎంత మృదువుగా నున్నదో చూడుము. పోతన తన భాగవతమున గజేంద్రుని మొరను అత్యద్భుతముగ వర్ణించెను. అంతట "సిరికిం జెప్పడు శంఖచక్ర"అను

పద్యమును ఎంత సందర్భోచితముగ రచియించెనో చూడుడు. సత్యభామ యుద్ధఘట్టము అత్యద్భుతము. పద్యములు పాదపాదములకు విరచి తూగుటుయ్యాల లోని బాలికలంబోలి, రసావేశముతో భావముల తారతమ్యము సరిదాప్పుట అతని కవితయందలి ప్రతిభ. రుక్మిణీదేవికి వివాహోత్పూర్వము కలిగిన ఆందోళనను వర్ణించుటలో అతని కతడే సాటియని మెప్పులు బడసెను. రుక్మిణీదేవియొక్క ఆ ఆందోళనను వినుము.

శా. లగ్నంబెల్లి వివాహముం గదిసె నేలారాడు గోవిందుడు
ద్విగ్నంబయ్యెడి మానసంబు వినెనో వృత్తాంతముం బ్రాహ్మణుం
డగ్నిద్యోతనుడేటికిం దడసెనో! యత్నంబు సిద్ధించునో
భగ్నంబై చనునో! విరించి కృత మెబ్బంగిం బ్రవర్తించునో!

మ. ఘనుడా భూసురు డేగెనో! నడుమ మార్గ శ్రాంతుడై చిక్కెనో
విని కృష్ణుం డిది తప్పుగా దలచెనో! విచ్చేయునో! ఈశ్వరుం
డనుకూలింప దలంచునో తలపడో! యార్యా మహాదేవియున్
నను రక్షింప నెఱుంగునో యెఱుగదో నా భాగ్య మెట్లున్నదో.

అంత్యనియమాది శబ్దాలంకృతుల కితని కవిత పుట్టినిల్లు. శరతల్పగతుడైన భీష్ముడు కృష్ణుని స్తుతించు ఘట్టములో తిక్కన పోతనలను బోల్చిచూడుడు. దేవయానిని సైకత్తె సందర్భములో నన్నయ పోతనలను బోల్చిచూడుడు. సత్యభామా యుద్ధఘట్టమున పోతన సోమనలను బోల్చుము. సర్వజ్ఞ ప్రబంధ పరమేశ్వరు లతో నితండు తుల్యుండు. రసౌత్కృష్ట్యమున వారి కన్నను తిక్కన కన్నను మిన్న. అర్థపుష్టిలో నితరు లకు తీసిపోకున్నను తిక్కనకు తగ్గును.

నన్నయకు వోలె ఈతడు వాడు సంస్కృత పదములు లలితములై యుండును. అర్థసారస్యమునను, పద వాక్య సౌష్టవమును రసోచితరచనా వైచిత్రియందును అతని కతడే సాటి. ఈతని పదము లతి కోమలములు, అలంకారములు మనోజ్ఞములు, రచనలు సరసములు, పాకము మధురము ఈతని కవిత్వమందు హరిభక్తి ఉట్టిపడును. వేదాంతార్థ చింతనంబునకు కూడ ఈతని కవిత ప్రసిద్ధి. పోతన్న శబ్దార్థముల రెంటికి సమాన గౌరవములనిచ్చి సామర్థ్యతిశయముతో శబ్దార్థాలంకారము లుపయోగించెను.

భక్తిరసమున నాంధ్రవాఙ్మయమున ప్రధానపీఠము పోతరాజుదే. అతని నా పీఠమునుండి తొలగింపగల కవి "న భూతో న భవిష్యతి" అని జెప్పిన సాహసము గాదు. నవరసములలో భక్తిరస మొకటి కాకపోయినను దాని నొక రసస్వరూపముగ నిర్ణయించి సజీవము చేసెను.

పోతన భాగవతమును గూర్చి శ్రీ వసురాయ కవి ఎట్లు చెప్పెనో చూడుడు.

"వెలుగు పడనేల వాని కవిత్వమునకు
బ్రదుకువై నాసకూడను బాడుసేయు
ఘోర దారిద్ర్య దుఃఖంబు గుదుచు నకట
యేగతిన్ పల్కె పోతన్న భాగవతము ?"

ఆత్మగౌరవము గల కవిసత్తముడని చెప్పినయెడల అతని యెడల న్యాయము చేకూర్చినవారగుదుము.

రచన : జి. శివశంకర్,
IV B. Sc.

# సానుభూతి

## (నాటిక)

### రంగము 1

[మహేశం యిల్లు. రెండు గదులు బయటకు కనిపిస్తుంటాయి. గోడలకి కాలెండర్లు వ్రేలాడుతున్నాయి. ఓ పెయింటింగ్ దుమ్ముకొట్టుకుని వున్నది. దానిమీద వున్న సాలెగూడు ఇంటి యజమానుల నిర్లక్ష్యం వ్యక్తం చేస్తోంది.]

మహేశం ఎడమవేపు గదిలోనుండి కర్టెన్ ఒత్తిగించి లోనికి వచ్చాడు. గ్లాస్కో పంచె కట్టుకుని సిల్కులాల్చీ తొడుగుకొని వున్నాడు. ప్రతిదీ లోతుగా ఆలోచించే స్వభావాన్ని వ్యక్తం చేసే చిన్న సూదికళ్ళని మాటిమాటికీ ఆర్పే అలవాటుంది. కుర్చీలో కూర్చుని సిగరెట్ వెలిగించాడు. ఎవరికోసమో ఎదురుచూసి రాకపోవడంవల్ల జనించే విసుగు అతని ముఖంమీద స్పష్టంగా కనిపిస్తోంది.]

మహేశం : (గడియారం చూసుకుంటూ) రమణారావుగారు, నారాయణగారు ఇంకా రాలేదేం చెప్మా! అప్పుడే పదకొండౌతోంది. (ప్రక్కనే టేబుల్ మీద వున్న న్యూస్ పేపరుతీసి సోఫాలో వెనకకు వాలి చదువుతుంటాడు).

(రమణారావు ప్రవేశం. తెల్లసూటులో వుంటాడు. ఆడంబరత అతనిలో ద్యోతకమౌతుంటుంది. ఏదో విచారంలో వున్నవాడిలా మొహం పాలిపోయి వుంది).

మహేశం : (శబ్దాన్ని విని పేపరు అవతల పెట్టి)

రండి! రండి! ఇప్పుడే అనుకున్నాను. మీరంతా రాలేదేమా అని. కూచోండి రమణారావుగారూ!

రమణారావు : (సోఫాలో కూలబడుతూ)

విన్నారా? శేషగిరి ఉద్యోగం పోయిందట! పెళ్ళాం, పిల్లల్ని వదలి లేచిపోయాడు (విచారంలో మాటరానట్లుగా ఆపేస్తాడు)

మహేశం : (విస్మయంతో) అలాగా! నాకింత వరకూ తెలీదు. పాపం! ఆ కుటుంబానికి ఏమీ ఆధారం ఉన్నట్లు లేదే!

రమణారావు : అందుకే నేనండీ నా బాధ. పెళ్ళాం, ఇద్దరు పిల్లలు ఎలా బ్రతుకుతారు అని.

నిజంగా నాకప్పుడప్పుడూ అనిపిస్తుంది మహేశం గారూ! ఈ లోకంలో ఎందరు అనాథలున్నారో వారిలో కొందరికైనా సహాయం చేయగలిగితే నా జన్మ ధన్యం అని. ఒకరి దుఃఖంచూసి సహించలేని స్వభావం నాది. శేషగిరి కుటుంబం పడే బాధలకు నా హృదయం ద్రవించిపోతోంది.

(నారాయణ ప్రవేశం. లాల్చీ, పంచెలతో అతి నిరాడంబరంగా, విలాసంగా వున్నాడు. కళ్ళకువున్న కూలింగ్ గ్లాసెస్‌లోంచి అతని కళ్ళు వింతగా కనిపిస్తుంటాయి. ప్రతి విషయాన్ని తేలికగా చూస్తూ హాస్యధోరణిలో మాట్లాడుతాడు)

నారాయణ : (వచ్చి కూచుంటూ) ఏమిటండోయ్ రమణారావుగారూ! ద్రవం అంటున్నారు!

మహేశం : ఆ! ఏంలేదు. శేషగిరిలేడూ! అతడు ఉద్యోగం పోవడంవల్ల లేచిపోయాట్ట. వారి కుటుంబపరిస్థితిని చూస్తే చాలా విచారంగా వుందట రమణారావుగారికి.

నారాయణ : ఓ! అదా! రమణారావుగారూ! మీరింత నవనీతమనస్కులని నాకింతవరకూ తెలీదండీ. అయితే మిమ్మల్ని భరించడం కష్టమేనండీ!



Winners of College Day Sports



College Athletic Team
2nd Place at the Inter - Collegiate Meet.

*Photos: Matha Studios.*

రమణారావు : (మాటలలోని వ్యంగ్యాన్ని అర్థం చేసుకోకుండా) ఆ! ఏమిటోనండి. నేను ఒకరి కష్టాల్ని చూస్తే వారి యాతన నేను అనుభవిస్తున్నట్లుగా ఫీలవుతానండి!

మహేశం : మీరన్నట్లు లోకంలో కొందరికైనా సహాయం చేయగలిగితే నిజ్మ ధన్యమేనండీ.

నారాయణ : (నవ్వుతూ) అరే! మీరిద్దరూ కలిసి లోకంలో కష్టాలే లేకుండా చేసేట్టున్నారే! నన్నడిగితే మీరిద్దరు బుద్ధితెలివి లేక్షవపనిచేస్తున్నారంటాను. లోకంలో ఎందరో కష్టాలు పడుతూంటే వారి కోసం మన జీవితాలు నాశనం చేసుకోవడం నా కిష్టంలేదు.

రమణారావు : చూడండి నారాయణగారూ! మీ అభిప్రాయం మీ స్వార్థాన్ని నిరూపిస్తోంది. కేవలం మీ సుఖమేనా మీరు కోరేది? అందరూ సుఖంగా ఉండాలని మీకు లేదూ?

నారాయణ : (తాపీగా) ఎందుకుండదు? కాని అభిప్రాయం అదికాదు. ఒకరి సుఖదుఃఖాలకి మనమా బాధ్యులం?

మహేశం : అయితే పతితులు, నిర్భాగ్యులు కేవలం సానుభూతికేనా నోచుకోలేదా? వారిని ఉన్నతుల్నిగా చేయడం సర్వోత్కృష్టమైన పనికాదా నారాయణగారూ?

నారాయణ : (నిర్లక్ష్యంగా) నాకు అలాంటి వాటి మీద నమ్మకం లేదు. అలాంటివన్నీ కేవలం కథల్లో తప్ప నాకెప్పుడూ నిత్యజీవితంలో ఎదురుకాలేదు. వాటి మీద నాకే నిశ్చితాభిప్రాయమూ లేదు. కాని నా జీవితలక్ష్యం ఒకటే. సుఖంగా ఆనందంగా గడపడం......

రమణారావు : క్షమించండి నారాయణగారూ! నేను మరే ఉద్దేశంతోనూ అనడం లేదు. మీకే ఆ కష్టాలు వస్తే......ఏం అనుకోకండి. అప్పుడైనా మీరు ఒకరి సహాయాన్ని కోరతారా?

నారాయణ : (పగలబడి నవ్వుతూ) ఓహ! భలే సమస్యనే! కాని రమణారావుగారూ నాకు జీవితంమీద సంపూర్ణ విశ్వాసంవుంది. మన జీవితగమనం నడత మీద ఆధారపడి వుంటుందని నేను భావిస్తాను.

ఆ కష్టాలన్నవేవో వస్తే సినిమాలోలా "ఇటుపైనాగతేమి" అంటూ బయలుదేరను. కష్టాలతో పోరాడుతాను.

మహేశం : (కంగారు పడి) ఎందుకీ మాటలు నారాయణగారూ! ఓ ఆట వేద్దాం రండి.

(అందరూ సిద్ధమౌతుండగా తెర)

## రంగము 2

(అదే గది. ఇల్లంతా చిందర వందరగా వుంది. న్యూస్ పేపర్లు నేలమీద పొర్లాడుతున్నాయి. మహేశం విచారంగా కూచుని వున్నాడు. కళ్ళు లోతుగా పీక్కుపోయి వున్నాయి. గడ్డం కొద్దిగా మాసివుంది. నిస్పృహ కళ్ళల్లో స్పష్టంగా కనిపిస్తోంది. తలపట్టుకుని విచారంగా వెనుకకు వాలాడు).

రమణారావు : (ప్రవేశించి) గుడ్ మార్నింగ్ మహేశం గారూ! (చూచి)

అరె!! అదేమిటి మహేశంగారూ! అలా వున్నారేం! ఒంట్లో బావుండలేదా?

మహేశం : (నిట్టూరుస్తూ) నా జీవితానికిక ఒకటే బావుండడం రమణారావుగారూ! (చెప్పలేక చెప్తున్నట్లుగా) నా...ఉద్యోగం పోయింది.

రమణారావు : (షాక్ కొట్టినట్లయి) ఆఁ! అలాగా! కారణం ఏమిటండి?

మహేశం : నేను శ్రద్ధగా వర్కు చేయడం లేదుట. నాపై ఆఫీసరుకు నా మీద మొదటి నుండీ ద్వేషంగానే వుంది. అయినా......

రమణారావు : (ఎంతో కోపంగా) అయితే వాడి పనన్నమాట. వాడికి పెళ్ళాం, బిడ్డలు లేరుటండీ? అసలు ప్రైవేట్ కంపెనీలో పనిచేయడమే క్షణ క్షణ గండంగా వుంటుంది. (విచారంగా భంగిమ పెట్టి కూచుంటాడు).

మహేశం : (గద్గదికంగా) నా జీవితం ఇకేంకావాలి రమణారావుగారూ? నా భవిష్యత్తేమిటి? ఇక నేనెలా బ్రతకడం? ఎవరు సహాయం చేస్తారు?

రమణారావు : (అనునయిస్తున్నట్లుగా) మీరేం భయపడకండి. పరిస్థితులన్నీ చక్కబడతాయి. బి. ఎ. పాసయిన మీకు ఉద్యోగం దొరకడం ఓ పెద్ద కష్టమైన పనటండీ.

మహేశం : చూడండి రమణారావుగారూ! నేను మరో ఉద్యోగం చూసుకునే వరకూ నా జీవనానికి ఓ ఐదువందల రూపాయ లివ్వగలరా!

ఉద్యోగం దొరికిన తర్వాత ఇచ్చేస్తాను. నామీద మీకు నమ్మకం లేదూ? క్షమించండి అడుగుతున్నందుకు......మీకు బ్యాంకులో వున్న రెండు వేలలో ఒక్క ఐదువందలివ్వండి.

రమణారావు: (తడబడుతున్న కంఠంతో) మీ కష్టం చూస్తే నాకు బాధగానే వుంది. మీకు సహాయం చేయాలని ఎంతగానో వుంది. కాని ఆ డబ్బు మా ఆవిడది. నాకివ్వాలనే వుంది. కాని...క్షమించండి. మీకు త్వరలో ఉద్యోగం దొరకాలని కోరుకుంటాను. అలా వెళ్ళాలి. వస్తానండి.

(గబగబా వెళ్తాడు)

మహేశం: (నిట్టూరుస్తూ) మంచిదండి.

(సోఫాలో కూచుని శూన్యంగా చూస్తుంటాడు) నారాయణ ప్రవేశం. చేతిలో న్యూస్ పేపరుంది.

నారాయణ: విన్నారా మహేశంగారూ! రష్యన్లు మరో స్పుత్నిక్ పంపారట.

(మహేశం మాట్లాడకుండా వుండటం గమనించి) అలా వున్నారేమండీ? ఆముదం పుచ్చుకున్నారా?

మహేశం: (బాధగా) ఏంలేదు...కూచోండి.

నారాయణ: అదేమిటండీ విచారంలో వున్న ప్రబంధ నాయకుడిలా వున్నారు?

మహేశం: (చేతులలో తలదాచుకుంటూ) ఏం చెప్పను. నా ఉద్యోగం పోయింది.

నారాయణ: (కొంచెం ఆశ్చర్యంగా చూచి) అలాగా? ఎందుకెళ్ళిపోయింది? ఎక్కడికిపోయింది? ఎప్పుడు పోయింది.

మహేశం: నా దురదృష్టంవల్ల పోయింది. ఏం చేస్తాను?

నారాయణ: అయితే కిం కర్తవ్యం...!

మహేశం: కాని నారాయణగారూ! నాకు ఉద్యోగం పోయినందువల్ల బాధలేదు. మరో ఉద్యోగం దొరికేవరకూ ఎలా గడపటం అనే నా బాధ.

నారాయణ: నారు పోసినవాడు నీరు పోయకుండడండీ! ఏదో ఆధారం దొరకకపోదులెండి.

మహేశం: (హతాశుడై) అయితే మీరూ అంతేనా!

నారాయణ: ఏం అలా అంటున్నారు?

మహేశం: మీ సహాయం లభ్యమవుతుందని నే నాశించాను. అయితే మీరు చెప్పింది నిజమేనన్న మాట......

ఎవరి కష్టాలకి వారే బాధ్యులన్నమాట.

నారాయణ: ఓ! అదా! మీరు నన్ను సరిగా అర్థం చేసుకోలేదు మహేశంగారూ! నేనన్నది మీరు నిజంగానే భావించారా? ఆప్తుల కష్టాలు చూసి ఊరుకునే కఠిన హృదయమనుకున్నారా నన్ను? ఆప్తులకష్ట లెవరికైనా బాధిస్తాయి. సహాయం చేయడానికి సముద్యుక్తులను చేస్తాయి. కాని లోకాన్నే ఉద్ధరించాలనుకోవడం నా మతం కాదు. సాధ్యాసాధ్యాలు గమనించకుండా నేనెప్పుడూ మాట్లాడను మహేశంగారూ!

మీకు సహాయం చేయడానికి నేనెప్పుడూ సిద్ధమే! ఇదిగో వుంచండి.

(ఐదువందల రూపాయలనోట్లు ఇస్తాడు.)

(మహేశం నారాయణకళ్ళల్లోకి చూస్తూఉంటాడు. అతని నేత్రాలు ప్రకాశవంతమౌతాయి. పెదవులమీద అనిర్వచనీయమైన దరహాసం వెల్లివిరుస్తోంది.)

(పటాలున నారాయణచేతుల్ని పట్టుకుని)

మహేశం: మీరే గెలిచారు నారాయణగారూ! మీరే గెలిచారు.

నారాయణ: (తెల్లబోయి) ఏమిటండీ ఇదంతా...

మహేశం: మరేంలేదు. కూచోండి. అభాగ్యుల మీద, మీరూ, రమణారావు ఇద్దరూ పరస్పర భేదాభిప్రాయాలు వెలిబుచ్చారు. నాకు అనుమానం వేసింది. మీలో ఎవరు నిజమైన అభిప్రాయాల్ని వ్యక్తం చేశారోనని, మీలో ఎవరు నిజంగా దయాపూరిత హృదయులో కనుక్కోవడానికి నాటకమాడాను.

నా ఉద్యోగం నిజంగా పోలేదు. కాని ఈ నాటకంలో మీ ఇద్దరి స్వభావాలూ నా కర్థమైనాయి.

నాకు ఉద్యోగం పోయిన సంగతి విని రమణారావు కల్లబొల్లి విచారం నటించి తనకేమీ పట్టనట్లు వెళ్ళిపోయాడు. నా కనుమానంగావున్నది మీసంగతే!

మీరు మొదట చెప్పినట్లుగానే ప్రవర్తించినట్లయితే ఇద్దరూ ఒకేరకం వ్యక్తులని నిర్ణయించుకునే వాణ్ణి. కాని మీరు నా అభిప్రాయాన్ని తారుమారు చేశారు.

నాకు కావలసింది నిజమైన మానవత్వంతో కూడిన స్నేహం నారాయణగారూ! ధనం కాదు. మీరే గెలిచారు నారాయణగారూ!

నారాయణ: అయిందా మీ ఉపన్యాసం కాస్త మంచినీళ్ళు తాగండి.

(ఇద్దరు నవ్వుతూండగా తెర)

— కె. సదాశివరావు (పి. యు. సి.)



Start of 'Tug-of-War'



Musical Chairs : Guests.

# LAURELS



100 m. Staff.



800 m. Seniors.



100 m. Seniors.



400 m. Sub-Juniors.

*Photos : Matha Studio*

# हे राही !

हे राही !
ओ राही ! !
ऊबड़-खाबड़
टेढ़ी-मेढ़ी
लंबी-चौडी
राह यही है
थक मत जाओ
बढ़ बढ़ जाओ
पग-पग पर हों
नुकीले कांटे
कंकरीले पत्थर
लौट मत आओ
बढ़ते जाओ ।।

फूलों की महक
चिडियों की चहक
झरने की झुरमुट
मृदु पवन की थपक
यह माया
प्रकृति की छाया
है सुंदर
बहुत मनोहर
यह स्फूर्ति है
यह दीप्ति है
यह तृप्ति है
यह जागृति है ।।

देखो
वह है मधु-मक्खी
मंडराती है
फूलों में
गुन गुनाती
गीतों को
है वह लट्टू
यह मधु है
यह अन्न है ।
यह चींटी
काली रेखा सी
धूमिल सी
तिल-मिलकर
दाने का कण
चुन चुन
कहती है
यह प्राण है
यह त्राण है ।।

यह नदी
बलखाती

लहराती
भुजा ताककर
आगे बढ़ती
वह चंचल
चपलाक्षी सी
जीवन-सर में
सुमना सी ।।

देखो ऊपर
नील गगन में
तारे हैं
टिम टिमाते
नीचे
धरती पर
अतल रत्नाकर है
अंतरिक्ष में
चंद्र को
चूमने का
स्पुत्निक है

पर मैं हूँ साक्षर
पर राक्षस ।
प्रात्निक है
यह ज्ञान विज्ञान ।।

अणु में
परमाणु में
ब्रह्म वह
व्याप्त है
आत्मा में वह
है परमात्मा
फूल में
वह सुगंध
सुगंध में
व्याप्ति है
प्राप्ति है
आनंद वही
सही
पारस कहीं !

**श्री कर्ण राजशेषगिरि राव**
एम. ए., सा० र०



Intermediate : 1956 – '58 M. P. C. ( Section II )

VIJAYA

# ★ अनिवार्य सैनिक शिक्षा

सैनिक शिक्षा का तात्पर्य यह है कि शिक्षित लोगों को जो सैनिक की सभी कारवाहियों से अवगत करती है। सैनिक शिक्षा सिर्फ फौजों तक ही सीमित नहीं परन्तु प्रत्येक नागरिक के लिये व्याप्त है! और भी यह जरूरी नहीं कि जो विद्यार्थी या व्यक्ति सैनिक शिक्षा पाये वह सेना में भर्ती हो जाय। यह व्यक्तिगत भलाई के लिये स्थापित की गई संस्था है।

सैनिक शिक्षा संस्था की स्थापना हुए चन्द ही दिन नहीं हुए। इसका अपना एक सुदीर्घ इतिहास है। देश की आवश्यकता को दृष्टि में रखकर इस संस्था का निर्माण हुआ। देश की आवश्यकता ही नहीं व्यक्ति के शारीरिक, मानसिक व आत्मिक हितों को पोषित करने के लिये इस संस्था का निर्माण हुआ। एक कहावत भी है "स्वस्थ्य शरीर में स्वस्थ्य मन" जब शरीर ही स्वस्थ्य नहीं तो मन कैसे स्वस्थ्य रह सकता है! आधुनिक युग में हमें शारीरिक श्रम देने का अवसर ही नहीं मिलता है। 80 % जनसंख्या दफतरों में काम करने वाली है। अतः सिर्फ एकांगी परिश्रम हो रहा है। इसका परिणाम है दुर्बल और भीरु सन्तानें। वंश परंपरा के गुणों का सन्तान पर भी प्रभाव पडता ही है। यदि एक परिवार का सदस्य किसी भी जीवन की शाखा में कमजोर है तो यह उसके कुटुंब का दोष है। अब भारत में अन्य यूरोपियन देशों की समानता में कमजोर व्यक्ति बसते हैं। यदि भारत आर्थिक रूप से उसकी जनता का कायापलट नहीं कर सकता तो कम से कम शारीरिक रूप से तो मजबूत बना सकता है। इन सब बातों को ध्यान में रख इस योजना को प्रचारित किया गया।

इस योजना के अन्तर्गत कई शाखायें हैं। सर्व प्रथम विद्यार्थियों की परेड आदि को ध्यान में रखते हैं। निम्न लिखित शाखायें जो कि सभी प्रकार के विद्यार्थी चाहे बेसिक या प्राथमिक शिक्षा पढ़ते हैं पाई जाती हैं।

(१) प्रादेशिक सेना :– इस योजना में भारत की सीमाओं की रक्षा के लिये युवकों को तैयार करते हैं। युद्ध के समय संचार भेजने के लिये यह काम आती है।

★ निबंध – प्रतियोगिता में पुरस्कृत

(२) N. C. C:- कालेज के विद्यार्थियों के लिये यह सीमित है। इस में भर्ती होने के लिये कुछ नियुक्त नियम हैं। इन में उत्तीर्ण होने पर योग्यता के अनुसार प्रमाण पत्र दिये जाते हैं। परेड की ओर विशेष ध्यान दिया जाता है।

(३) P. E. C:- यह हाइस्कूल की कक्षाओं के विद्यार्थियों के लिये है। शुरुवाहत से ही बालकों में सैनिक के भावों को भरने की चेष्टा की जाती है जिस से भविष्य में उस दुर्गम परन्तु देशभक्त जिन्दगी को हँसता हुआ देश के लिये बलिदान कर दे।

(४) बालचर संस्था :- यह सांकेतिक विषयों, नक्शा पढ़ना आदि प्राथमिक विषयों पर शिक्षा देती है। इन सबों के अलावा अनेक शाखायें हैं जैसे A.C.C आदि।

इस अनिवार्य शिक्षा का महत्व आधुनिक युग ने ही नहीं पुरातन काल ने भी समझा है! संसार के इतिहास को एक बार देखने पर हमारी आँखें खुल जाती हैं। हिटलर जिसकी शक्ति से सारा संसार थर्राता था उसने भी सैनिक शिक्षा का महत्व समझा। उसने एक बात पर जोर दिया। उसने अपने देश में ऐलान किया कि प्रत्येक नागरिक को सैनिक शिक्षा पाना आवश्यक है। चाहे शान्ति का समय हो या भयंकर युद्ध हो! लोग सैनिक शिक्षा ग्रहण करते और शांति के समय शांति से और युद्ध के समय राष्ट्र को सहायता करते थे! उसने सब को मिलाकर एक पलटन के रूप में नहीं संवारा। हिटलर ही नहीं जापानियों, फ्रांसीसियों ने भी इस लाभदायक सैनिक शिक्षा का महत्व समझा।

भारत के इतिहास कों देखने पर मालूम होता है क्यों प्राचीन भारतीय लोग विदेशी शक्तियों के आगे सर झुकाते थे! आर्यों के आगे द्राविडों ने मुगलों के सामने राजपूतों ने व यूरोपीय जातियों के सामने भारतीय गाजर मूली की तरह खेत कर दिये गये। डूप्ले जों कि भारत का गवर्नर हो कर फ्रांस से आया था, एक ही झलक में समझ गया कि यहाँ के देशीय राजाओं की क्या कमजोरी है। प्रसिद्ध ऐतिहासिक मिस्टर विनसेंट स्मिथ कहते हैं "डूप्ले भारत में यूरोपीय प्रभुता को स्थापित करने वाला प्रथम व्यक्ति था क्यों? वह यह सूत्र जान गया कि शिक्षित यूरोपीय सैनिक भारतीय देशी राजाओं की सेनाओं को चन्द दिनों में परास्त कर सकते हैं। यह वह महान घटना थी जिस ने भारतीय इतिहास का पासा ही पलट दिया। यही नहीं और अन्य ऐतिहासिक प्रमाण जैसे कि अश्वसेना के सामने हाथियों की सेना का प्रयोग आदि ऐसी भूलें थीं जो भारतीय इतिहास में एक नया अध्याय खोलती हैं।

इस सब प्राचीन घटनाओं के ध्यान दिये जाने पर ज्ञान होता है कि भारत में

सैनिक शिक्षा की कमी थी। इस कमी को उस समय के तात्कालीन राजाओं ने बहुत समय बाद जाना। महादाजी सिंधिया ने एक फ्रांसीसी सेनाध्यक्ष को रखा। वर्तमान युग को देखने पर भी हमें यह कभी खटक ही रही है। भारत को स्वतंत्र हुऐ अभी ग्यारहवों वर्ष ही चल रहा है। भारतीय सेनाओं की शक्ति अन्य यूरोपीय देश जैसें अमेंरिका, इन्ग्लैंड की तुलना में नहीं के बराबर है। सेना के दृष्टिकोण से ही क्या कुल भारत का बजट ही न्यूयार्क शहर के बराबर नहीं है। इस स्थिति में सेना पर कितना खर्च किया जाता है अंदाज लगाया जा सकता है।

इसके अलावा आज कल की परिस्थितियों के देखने पर और इन पर गौर करने पर ज्ञात होता है कि संसार कितनी विषयता में से गुजर रहा है। एक देश के हित दूसरे देश से छीने जाने को सीमा तक आ पहुँची है। काश्मीर की समस्या को दी लीजिये। हमेशा युद्ध की आशंका बनी रहती है। ऐसी अवस्था मे एक देश को अपनी सुरक्षा के लिए समुचित प्रयास करना चाहिए। ऐसी स्थिति में कमजोर और अनुभवहीन सेना से क्या फायदा है!

संक्षेप में भारतीय सरकार ने इस समस्या को समझा है और अपनी तरफ हो भरपूर प्रयत्न कररहीहै इस उठाये हुए कदम में आशातीत सफलता प्राप्त हो रही है। शिक्षित व्यक्ति अपने चरित्र व शारीरिक, मानसिक स्तर से स्वस्थ्य हैं। सरकार को इतने से ही नहीं खामोश बैठना चाहिए। ईश्वर भी इस कागू की कई योजना को पूरा सफल करे और भारतीय सुदृढ़ और स्वावलंबी बनें।

**के० राजेन्द्रनाथ**
(प्री यूनिवर्शिटी)



# देश भक्ति

देश भक्ति की भावना एक पवित्र भावना है। हम परंपरानुगत जिस देश में रहते हैं, जिस देश में हम बडे हुए हैं, जिस देश की हवा हमारे शरीर के प्रत्यणु में है, उस पवित्र देश को हमें प्यार करना चाहिए। माता और मातृ भूमि स्वर्ग से भी बढ़ कर हैं। अत: अपनी जन्म भूमि को प्यार करना हर एक मानव का कर्तव्य है।

हम स्वदेश-प्रेमको तीन रूपों में पाते हैं। (१) जन्म भुमि के प्रति अनुराग (२) देश की रक्षा करने का उत्साह (३) देशवासियों की सेवा करने की इच्छा।

जिस पवित्र देश में हमारा जन्म हुआ, जहाँ स्वजनों का स्नेह मिला, उसी जन्म भूमि को हम किस तरह भूल सकते। बडे बडे शहरों में रहने वाले भी अपनी जन्म भूमि की याद करते हैं। विदेशों में रहने वालों को भी स्वदेशियों को देखने से आत्मीयता का अनुभव होता है। जिस आदमी में अपनी मातृ भूमि के प्रति सहज भक्ति और प्रेम नहीं है, वह मानव नहीं है, दानव है।

जिसे हम प्यार करते हैं, उसकी रक्षा करने से हमें तृप्ति होती है। देश की परतंत्रता कोई देश प्रेमी नहीं सह सकता। प्राचीन काल से भारत देश पराई चढ़ाइयों को सह रहा है। इसलिए हमारे देश में चंद्रगुप्त, पृथ्वीराज, राणा प्रताप सिंह, शिवाजी आदि वीररत्न अवतरित हुए।

राणी लक्ष्मीबाई, नाना साहेब, तांतिया तोपे आदि वीररत्न और गाँधीजी, पटेल, नेहरू जी आदि नायक इसी देश में पैदा हुए थे।

अमेरिका में जार्ज वाषिंग्टन आदि महा पुरुष अपने देश को आजादी बनाने के प्रयत्न में लगे रहे।

देश प्रेम माने देशवासियों का प्रेम है। इसी बात को और बढ़ाकर तेलुगु कवि श्री गुरजाड अप्पाराव ने कहा कि देश माने मिट्टी नहीं है पर उसका अर्थ मानव है। मानव सेवा ही माधव सेवा है। इसलिए हर एक आदमी को अपने देशवासियों की प्रगति तथा उन्नति के लिए बडी कोशिश करनी चाहिये। भारत के इतिहास



First Batch: B. Sc., (Physics) - 1956-'58.

में ऐसे महान व्यक्तियों की कमी नहीं है। इस पवित्र देश में राजा राम मोहन राय, स्वामी विवेकानंद, श्री रामकृष्ण परमहंस आदि महा पुरुष पैदा हुए थे। उन्होंने देश की सेवा में दी अपना सर्वस्व त्रिकरण शुद्धि से त्याग कर दिया। विदेशों में भी फ्लारेन्स नईटिंगेल, अब्रहां लिंकन आदि महापुरुषों ने देश की सेवा की थी।

जो देशवासियों की भलाई चाहता है, जो अपने देशवासियों की सेवा त्रिकरण शुद्धि से करता है, वही सच्ची देश भक्ति है। वह देश की निन्दा अपनी ही समझता है और देश की भलाई अपनी भलाई समझता है।

बचपन से ही बच्चों को देश भक्ति का पाठ पढ़ना चाहिए। राम अयोध्या के छोडने के पहले कहते थे—
"जननी जन्मभूमिश्च स्वर्गादपि गरीयसी"

**वि. वि. सुब्रह्मण्य शर्मा,** प्री यूनिवर्सिटी.



